కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ 9న జిల్లాకు రాక

వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో పాల్గొననున్న కేంద్ర మంత్రి

విశాలాంధ్ర-విజయనగరం: కేంద్ర రైల్వే శాఖా మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ శనివారం జిల్లాకు రానున్నట్టు కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా వేపాడ మండలం వీలుపర్తిలో నిర్వహించే కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొంటారని తెలిపారు. ఆరోజు ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమంలో కేంద్ర మంత్రితో పాటు స్థానిక ఎం.పి. ఎం.వి.వి.సత్యనారాయణ, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, రాజ్యసభ సభ్యులు జి.వి.ఎల్. నరసింహా రావు తదితరులు పాల్గొంటారనీ పేర్కొన్నారు.

31వ రోజుకి చేరుకున్న ఎమ్మెల్సీ రఘురాజు పాదయాత్ర

సంఘీభావం తెలిపిన ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు



విశాలాంధ్ర-శృంగవరపుకోట: సి.ఎం. జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలన్న దృఢమైన సంకల్పంతో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు చేస్తున్న జయహో జగనన్న పాదయాత్ర 31వ రోజుకి చేరుకుంది. శుక్రవారం ఉదయం నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం కారేడు బి.పి పెట్రోల్ బంకు వద్ద నుండి బయలుదేరి, ఉలవపాడు గ్రామం వరకు 10 కి.మీల దూరం ఎమ్మెల్సీ రఘురాజుతో పాటు ఎస్.కోటకు చెందిన నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో పాదయాత్ర కొనసాగించారు. ప్రకాశం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు, రాష్ట్ర టి.ఎస్.అధ్యక్షులు కేశవరపు జాలిరెడ్డి, కొండారెడ్డిపాలెం సర్పంచ్ &మాజీ ఎం.పి.పి టి.సురేష్, ఉలవపాడు వైస్ ఎం.పి.పి షేక్ ఫైజల్ తదితరులు ఎమ్మెల్సీ రఘురాజు పాదయాత్రకు సంఘీభావం తెలిపి వెంట నడిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాధవరావు మాట్లాడుతూ మళ్లీ రెండోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలనే సంకల్పంతో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తిరుమలకు చేస్తున్న పాదయాత్రను కీర్తిస్తూ సన్మానించారు.

నేడు జనసేన కార్యాలయం ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-భోగాపురం: మండల కేంద్రమైన భోగాపురంలో జాతీయ రహదారిని అనుకోని ఉన్న జనసేన పార్టీ కార్యాలయాన్ని జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ చేత ప్రారంభోత్సవం చేస్తున్నట్లు నెల్లిమర్ల జనసేన నాయకురాలు లోకం మాధవి తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోగల భోగాపురం, పూసపాటిరేగ,డెంకాడ, నెల్లిమర్ల మండలాల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం సాయంత్రం జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని ఆమె కోరారు.

రైతులకు వెంటనే పరిహారం అందజేయాలి

ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేగల



విశాలాంధ్ర-జామి: మిచౌంగ్ తుఫాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే పరిహారం చెల్లించాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేగల అప్పలరాజు డిమాండ్ చేసారు. తుఫానుకు ముంపుకు గురైన జామిమండలంలోని అలమండ గ్రామంలోని పొలాలలో వరిచేనును ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా రైతుల తమ ఆవేదన వ్యక్తం చేసారు. అనంతరం దేగల మాట్లాడుతూ ప్రస్తుతం వరిపంట చేతికందే సమయంలో నష్టపోవడంతో రైతులు కష్టాల్లో ఉన్నారన్నారు. వారిని ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే వరి రైతుకు ఎకరాకు రూ.40వేలు, వాణిజ్య పంటలకు ఎకరాకు 75వేలు, ఉద్యాన పంటలకు రూ.1లక్ష చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేసారు. అలాగే ప్రస్తుతం రైతుల రుణాలను మాఫీ చేయాలని, కొత్తగా రుణాలు ఇచ్చి వారిని ప్రోత్సహించాలని కోరారు. పంటనష్ట వివరాలను అధికారులు వెంటనే పరిశీలన చేసి నివేదిక తయారు చేయాలని కోరారు. రైతులను ఆదుకుని రైతు పక్షపాతి ప్రభుత్వంగా నిరూపించుకోవాలని సూచించారు. రంగుమారిన, మొలకెత్తిన ధాన్యాన్ని ఎటువంటి నిభందనలు లేకుండా కొనుగోలు చేయాలన్నారు. ఈవిషయమై జిల్లా కలెక్టర్‌కు 11న వినతి పత్రం అందజేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమానికి పెద్దఎత్తున రైతులు తరలి రావాలని కోరారు.

సమస్యలు పరిష్కరించకపోతే పోరాటమే : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-గజపతినగరం: సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం తీవ్రతరం చేస్తామని ఏఐటీయూసీ గజపతినగరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పురం అప్పారావు హెచ్చరిం చారు. శు క్రవారం సమస్యలు పరిష్క రించాలని గజపతి నగరం ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి పారిశుద్ధ్య సెక్యూరిటీ సిబ్బంది పలు నినాదాలు చేస్తూ ధర్నా జరిపారు సకాలంలో జీతాలు అందక అర్ధాకలి తో అలమటిస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

రైతులకు ఎకరాకి రూ.40 వేలు పరిహారం చెల్లించాలి

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ డిమాండ్

విశాలాంధ్ర-నెల్లిమర్ల: తుఫాను వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.40 వేలయ నష్టపరిహారం చెల్లిం చాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ డిమాండ్ చేశారు. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి జరజాపుపేటలో తుఫాను వల్ల నష్టపోయిన రైతులను శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బుగత అశోక్ మాట్లాడుతూ అధికారులతో క్షేత్రస్థాయిలో పంటనష్టాన్ని అంచనా వేసి తక్షణమే పరిహారం చెల్లించాలని కోరారు. పంటనష్టపోయిన ప్రతి రైతు కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రంగుమారిన, మొలకలు వచ్చిన ధాన్యానికి ఎ గ్రేడ్ ధర చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి తాళాడ సన్నిబాబు, మండల కార్యదర్శి మొయిద పాపారావు పాల్గొన్నారు.

రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయం

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. శు క్రవారం స్థానిక రాజీవ్ ఇండోర్ మైదానంలో ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఆయన క్రీడా సామాగ్రిని సంబంధిత సచివాలయాల కార్యదర్శులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆడదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా పిల్లల్లో, యువకుల్లో క్రీడా స్ఫూర్తిని నింపే ప్రయత్నంలో భాగమేనని అన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి క్రీడా సామగ్రిని రాష్ట్రవ్యాప్తంగా అందించడం జరిగిందన్నారు. విజయనగరం క్రీడాలకు ప్రసిద్ధని, ప్రతి ఒక్కరూ మానసిక ఉల్లాసంతో పాటు శారీరకొల్లాసానికి క్రీడలు దోహదపడతాయన్న విషయాన్ని గుర్తించాలన్నారు. విద్యతోపాటు క్రీడల్లో రాణించినప్పుడు మంచి భవిష్యత్తు ఉంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, . వైసీపీ నగర అధ్యక్షులు ఆశపు వేణు, కార్పొరేటర్లు తవిట్రాజు ,కనకల నాగవల్లి, తదితరులు పాల్గొన్నారు.

రాజాంలో బస్‌పాస్ కౌంటర్ ఏర్పాటుకై కదం తొక్కిన ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు

- బస్‌పాస్ కౌంటర్ ఏర్పాటు చేయకపోతే డిపోను ముట్టడిస్తాం
- ఏఐఎస్ఎఫ్ నాయకులు హెచ్చరిక

విశాలాంధ్ర-రాజాం: రాజాం కేంద్రంగా విద్యార్థులకు అందుబాటులోనికి బస్సు పాస్ కౌంటర్ తీసుకురావాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ర్యాలీ చేసి అనంతరం కాంప్లెక్స్ వద్ద మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. సునీల్ ఎన్.నాగభూషణం సహాయ కార్యదర్శి బి. రవి కుమార్ మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచి ఉన్నత విద్యను అభ్యసించడానికి రాజాం కేంద్రంగా సుమారుగా 20,000 మంది విద్యార్థులు బస్సు పాస్ ఆధారంగా వస్తున్నారని బస్సు పాస్ కోసం శ్రీకాకుళం, పాలకొండ వెళ్లాల్సి వస్తుందని విద్యార్థులందరికీ రాజాం కేంద్రంగా బస్సు పాస్ కౌంటర్ ను ఏర్పాటు చేయకపోవడం విద్యార్థులను నిలువెత్తున మోసంచేయడమే అన్నారు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పలుమార్లు నిరసన కార్యక్రమాలు చేపట్టిన కనీస స్పందన లేదని అన్నారు ఇక్కడున్న రాజకీయ నాయకులు, ప్రజా అధికారులు దీనిపై స్పందించకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. కావున వెంటనే అందుబాటులో బస్సు పాస్ కౌంటర్ ఏర్పాటు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు పిలుపునిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.హరికృష్ణ రాజాం నియోజకవర్గం కన్వీనర్ బి.దుర్గాప్రసాద్, ఏఐఎస్ఎఫ్ నాయకులు దుర్గాప్రసాద్, సంతోష్‌కుమార్, చంద్రశేఖర రావు, సాయి కుమార్, గణేష్ ప్రవీణ్ కుమార్ మణికంఠ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళు

జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-మెరకముడిదాం: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు ప్రభుత్వానికి రెండు కళ్లుతో సమానమని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జి మర్రివలస పంచాయతీ లో స్థానిక నేతలుతో కలసి సచివాలయం, రైతు భరోసా, వెల్నెస్ కేంద్రాలను ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ప్రభుత్వం నడుస్తుంది అని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుంది అని అంటే జగన్మోహన్ రెడ్డి చలవేనని అన్నారు. మిచౌంగ్ తుఫాను కారణంగా తడిచిపోయిన దాన్యాన్ని ఆన్ లైన్ ద్వారా కాకుండా ఆఫ్ లైన్ ద్వారా రైతులుకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. రైతులుకు అండగా ప్రభుత్వం ఉంటుందని భరోసా ఇచ్చారు.సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రజలు ముంగిటకే సేవలు అందించటం జరుగుతుందన్నారు. పార్టీలుకు, కులాలు, మతాలకు అతీతంగా జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందించటం జరుగుతుందన్నారు. లంచాలుకు తావులేకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించే ఘనత జగన్మోహన్ రెడ్డిదేనని కొనియాడారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఆంధ్రప్రదేశ్ కు జగన్ ముఖ్యమంత్రి గా ఉండటం అవసరం అని అన్నారు. దేశంలో ఎక్కడా అమలు చేయని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలు అవుతున్నాయని అన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక లేనిపోని విమర్శలు చేయటం హాస్యాస్పదంగా ఉందన్నారు. మహిళలు, రైతులు, విద్యార్థులు కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు.రాష్ట్ర ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వుండాలని కోరుకుంటున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీకి, జనసేన పార్టీలుకు ఒంటరిగా పోటీ చేసే సత్తా లేక పొత్తులు పెట్టుకున్నారన్నారు.వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో 175 స్థానాలుకు 175 గెలవటం ఖాయం అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అట్టాడ దేవదాసు, మండల వైసీపీ నాయకులు టి వేణుగోపాల రావు, బి నరేష్ కె శివరామకృష్ణ ప్రసాద్, ఎస్ రమేష్, కె నాగేశ్వర రావు, ఎం వెంకన్న, టి ఈశ్వరరావు, ఎంపిడిఓ ఎం రత్నం, పిఆర్ ఏఇ హరికృష్ణ, మండల వ్యవసాయ అధికారిని శ్రావణ్ తేజ, వైద్యాధికారి అజిత్ బాబు, సర్పంచ్ లు, ఎంపిటిసి లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రవర్తనకు పదును పెడితే జీవిత సాఫల్యాన్ని పొందవచ్చు

లెండి కళాశాలలో ప్రముఖ ఆధ్యాత్మిక గురు సుశీలాజి

విశాలాంధ్ర-డెంకాడ: లెండి కళాశాల వ్యక్తిత్వ వికాస తరగతులలో భాగంగా సంస్థ యూనివర్సల్ హ్యూమన్ వాల్యూస్ సెల్ మరియు ఇన్స్టిట్యూట్ ఇన్నోవేషన్ సెల్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్స్టిట్యూట్ అఫ్ వేదాంత పూణే నుండి విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మిక గురు సుశీలజి విచ్చేసి మానవతా ప్రవర్తన, లక్ష్య సాధన పై, పట్టు సాధించాలంటే మొదట కోరికలను జయించాలని ఆమె అన్నారు. విద్యార్థులకు మానవ జీవిత అన్వేషణ, సార్ధకత, లక్ష్య సాధన, నైతిక విలువలు గురించి తనదైన రీతిలో వివరిస్తూ వేదాంత ఇన్స్టిట్యూట్ ప్రచురించిన బుక్ అఫ్ సెలెక్ట్ పోయెమ్స్ నుండి మానసిక వికాసాన్ని సూచించే థియోడార్ తిల్టన్ పర్షియా దేశపు రాజు ని ఉద్దేశిస్తూ వ్రాసిన ఈవెన్ దిస్ షాల్ పాస్ అవే అన్న పద్యాన్ని చదివి కొన్ని విషయాల పై ఎటువంటి సాధికారతను కలిగి ఉండాలో వివరించారు. విభిన్న మనస్తత్వాలు గుంరిచి వివరించి, భావోద్వేగ నియంత్రణ, ఆనం దమయ జీవన మార్గపు సూత్రాల ను గూర్చి, మానవ జీవితాన్ని ప్రభావితం చేసే అంశాల ను గూర్చి చెప్పారు. విద్యార్థులతో ముఖాముఖిలో ఒక విద్యార్థి భగవద్గీత నుండి ఎటువంటి నైపుణ్యాలను పొందగలమని అడిగిన ప్రశ్నకు భగవద్గీత గొప్పదనం గూర్చి తెలియజేస్తూ, మానవ జీవిత సమస్యలకు పరిష్కారం చూపే వ్యక్తిత్వ వికాసాగ్రంథంగా చూడాలని చెబుతూ సందేహాలను నివృత్తి చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. వీ.వీ.రామారెడ్డి మాట్లాడుతూ మంచి విద్య కు మానవతా విలువలు జోడిస్తేనే అసలైన సార్ధకత అని, విద్యార్థులు తమ జీవితం లో ఆచరించినప్పుడే జీవితం సంపూర్ణ సార్థకత అని తెలియజేసారు. సంస్థ చైర్మన్ పెద్దిరెడ్డి మధుసూదన రావు, సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కోడూరు శివరామ కృష్ణ ముఖ్య అతిథి సుశీలాజిని సత్కరించారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ తమ్మినేని హరిబాబు వందన సమర్పణ చేయగా అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఫెమినా వింగ్ కోఆర్డినేటర్స్ దా జానకి, దా తిరుమల, దా పి డి శైలజ కార్యక్రమ నిర్వహణ ను చూసుకున్నారు.

మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి



విశాలాంధ్ర-బొబ్బిలి: రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా శిక్షణ ఇస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిం చేందుకు చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం పట్టణంలో గల విధ్వాన్ డిగ్రీ కాలేజీలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లా డుతూ యువత చదువుతున్న సమయంలోనే ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుచుకునేందుకు విషయ అవగాహనతో పాటు సాంకేతిక పరిజ్ఞానం పట్ల మక్కువ కలిగి ఉండాలని సూచించారు.ఉపాధి అంటే కేవలం ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే కాదని, వీటికి ధీటుగా పలు కార్పొరేట్ సంస్థలు అత్యధిక వేతనాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.ఉద్యోగాల్లో చేరే నాటికి చేసే పని పట్ల అవగాహన కలిగి ఉంటే మెరుగైన వేతనాలు లభిస్తాయని అన్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టిందన్నారు. సాంప్రదాయ డిగ్రీలతో పాటు, సాంకేతిక కోర్సుల్లో డిగ్రీలు పూర్తి చేసుకున్న,పలువురికి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా,పలు రంగాల్లో ఉద్యోగ సాధన దిశగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు దోహదపడుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గోవిందరావు, కళాశాల కరస్పాండెంట్ శంబంగి శ్రీకాంత్, ప్రిన్సిపాల్ నల్ల శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా స్థావరాలపై దాడులు

బెల్లపు ఊట, సారా ధ్వంసం, ఒకరిపై కేసు నమోదు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ దిలీప్ కిరణ్ ఆదేశాల మేరకు ఆంధ్రా ఒడిషా రాష్ట్ర సరిహద్దుల్లో దాడులు నిర్వహించి పీడిక అను అలియాస్ వాసు అను వ్యక్తి ఒడిషా రాష్ట్ర ప్రాంతం నుండి వలస వచ్చి పార్వతీపురం మండలం కొత్తవలస గ్రామంలో నివాసం ఉంటూ అక్రమంగా నాటు సారా తయారు చేస్తున్నారన్న సమచారం మేరకు దాడులు చేసి 1200 లీటర్ల నాటు సారా తయారు చేసే బెల్లపు ఊట,40 లీటర్ల నాటు సారా సారా వంట పాత్రలు ధ్వంసం చేసి సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.ఉపేంద్ర తెలిపారు.ఈ దాడుల్లో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్ఐ వి.వి.రమణ, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

15న ఉద్యోగ మేళా ను సద్వినియోగ పర్చుకోండి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి అద్వర్యంలో ఉపాధి కల్పనలో భాగంగా పార్వతీపురం లోని గాయత్రి డిగ్రీ కాలేజీలో ఈ నెల 15న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలిపారు.ఈ మేరకు శుక్రవారం ఆయన క్యాంప్ కార్యలయంలో జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ మేళా కు 16 కంపెనీ ప్రతినిధులు ఐటీ ఫార్మా హెల్త్ బ్యాంకింగ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆటోమోటివ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఈ చక్కటి అవకాశాన్ని నిరోద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపు ఇవ్వడం జరిగినది. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఎంబీఏ, బి.టెక్, ఎంఎస్సి చదివిన అభ్యర్థులు అర్హులు అని వారు తమ వివరములు skilluniverse.apssdc.in వెబ్ సైట్ లో నమోదు చేసుకోవాలని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సాయికుమార్ తెలిపారు. మేళ పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి యూ.సాయి కుమార్ , గాయత్రి కళాశాల కరెస్పాండెంట్ మణి కుమార్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, స్కిల్ డెవలప్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరములు కోసం 6305110947, 6303493720 నంబర్లును సంప్రదించాలన్నారు.

సికిల్ సెల్ ఎనీమియాను గుర్తించాలి

ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి విష్ణుచరణ్

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం: సికిల్ సెల్ ఎనీమియా గుర్తించాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి పి.విష్ణుచరణ్ అన్నారు. గిరిమిత్ర సమావేశ మందిరంలో వైద్యాధికారులకు, ఎఎన్ఎంలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సికిల్ సెల్ ఎనీమియాపై శుక్రవారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు విష్ణుచరణ్ మాట్లాడుతూ ప్రజల్లో సికిల్ సెల్ ఎనీమియా పై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని, వ్యాధిని త్వరగా గుర్తించడం వలన ప్రాణాపాయ స్థితి నుండి కాపాడవచ్చని అన్నారు. ఇందుకు ప్రభుత్వం వ్యాధిని త్వరగా గుర్తించేందుకు వీలుగా పంపిణీ చేసిన ర్యాపిడ్ టెస్ట్ కిట్లు ద్వారా మరింత సులభతరం అవుతుందని అన్నారు. సికిల్ సెల్ ఎనీమియాను నిర్మూలించడం ప్రభుత్వ లక్ష్యమని ప్రతీ ఒక్కరూ ఈ శిక్షణా ద్వారా పూర్తి పరిజ్ఞానం పొంది వ్యాధిని త్వరగా గుర్తించి ప్రజల్లో అవగాహన పెంపొందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బగాది జగన్నాథరావు మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియాపై శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర స్థాయి స్క్రీనింగ్ బృందం జిల్లాకు రావడం జరిగిందని, ఈ బృందం రాపిడ్ టెస్ట్ కిట్లు ద్వారా వ్యాధిని గుర్తించే విధానం, వివరాల ఆన్లైన్ చేయు పద్ధతులపై శిక్షణ ఇస్తారని అన్నారు. రక్తహీనత, అలసట, బలహీనత, కళ్ళు లేదా చర్మం పసుపు రంగుగా మారటం, తీవ్రమైన ఒళ్ళు నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది మొదలగు లక్షణాలు ద్వారా గుర్తించ వచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్బిఎస్కె అధికారి డాక్టర్ డి. భాస్కరరావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ లు శివకుమార్, విజయపార్వతి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్మోహనరావు, డాక్టర్ ఎం. వినోద్ కుమార్, శిక్షణా బృందం సంతోష్ కుమార్ పాత్రో, సిహెచ్ పివి కిరణ్ తదితరులు ఉన్నారు.

వైసీపీలో ప్రజా ప్రతినిధులకు తీరని అన్యాయం

టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి బోనెల, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు

విశాలాంధ్ర-పార్వతీపురం: స్థానిక సంస్థలను వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, అన్నివిధాలుగా వారికి అన్యాయం జరిగిందని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి బోనెల విజయ్‌చంద్ర, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, రాష్ట్ర సర్పంచుల సంఘం నాయకులు రామకృష్ణులు తెలిపారు.శుక్రవారం పట్టణంలో టీడీపీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. పలుఅంశాలపై వారు మాట్లాడారు. వాలంటర్ల వ్యవస్థతో ప్రజా ప్రతినిధులకు గౌరవం లేకుండా పోయిందని పలువురు ఆవేదన వ్యక్తంచేశారు. రానున్న ఎన్నికలలో వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి ఓటు హక్కు ద్వారా తగు బుద్ధిచెప్పి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసేందుకు కష్టపడి పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈకార్య క్రమంలో మూడు మండలాల టీడీపీ నాయకులు గొట్టాపు వెంకట నాయుడు, సీతారాం, బడే గౌరునాయుడు, గుంట్రెడ్డి రవికుమార్, మజ్జి వెంకటేష్,బోను దేవీ చంద్రమౌళి, గోర్జి చంద్రమౌళి, పోలసత్యనారాయణ, బార్నాల సీతారాం, కె.నారాయణరావు, జి.చంద్రమౌళి,కొల్లి తిరుపతిరావు, రౌతు వేణుగోపాల నాయుడు, డాక్టర్ భాను ప్రసాద్, పెంకి వేణు నాయుడు, పెంకి పార్వతి, సత్యం నాయుడు, పారి నాయుడు, వెంకట నాయుడు, తేరేజమ్మ, తేలు శేఖర్, తిరుపతిరావు, బోమ్మినాయిని లక్ష్మణ, బుడితి శ్రీను, బుడితి శ్రీరాములు,సబ్బాన శ్రీను, బొత్స వెంకట నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చెరువులను తలపిస్తున్న మక్కువ ప్రధాన రహదారులు

విశాలాంధ్ర-మక్కువ : మక్కువ మండలంలో మేజర్ పంచాయతీ ప్రధాన రహదారిలో అడుగు అడుగునా రోడ్లపై గుంతలు ఉన్నాయి వాటిని తప్పించుకొని ప్రయాణించడానికి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు విద్యార్థులు చాలా అవస్థలు పడుతు న్నారు. వృద్ధులు, గర్భిణీలు హడలెత్తిపోతున్నార. వాహనాలు పాడై, ఎక్కడికక్కడే నిలిచిపోతూ, తరచూ మరమ్మత్తులకు గురౌతున్నాయని చోదకులు ఆవేదన చెందుతున్నారు.. తెలుగుదేశం పార్టీ లో పోలేట్ బ్యూరోసభ్యులు గుమ్మడి సంధ్యారాణి ప్రధాన రహదారి గుంతల మయంగా చెరువులు వలె తలపిస్తుంది ఈ చెరువుల్లో కాగితం పడవలు నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలేట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి మక్కువ మండల అధ్యక్షులు గుల్ల వేణుగోపాల్ నాయుడు మామిడి ప్రసాద్ నాయుడు చింతల తవిటి నాయుడు బొంగు వాసుదేవరావు బి గౌరీ మింది సింహాచలం పెంట సత్యం దాకేటి గౌరీ నాయుడు డాక్టర్ మల్లేశ్వరరావు జి. భూషణ్ రౌతు గౌరీ నాయుడు కృష్ణ టిడిపి శ్రేణులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన తెలియపరిచారు.

సకాలంలో సిలబస్ పూర్తి చేయాలి

ఐటీడీఏ పీవో కల్పనా కుమారి

విశాలాంధ్ర-సీతంపేట: మండలంలోని మల్లి గురుకుల పాఠశాలను ఐటిడిఎ పీవో కల్పన కుమారి శుక్రవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. బాగా చదవాలని విద్యార్థులకు సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి వారి సామర్థ్యాన్ని తెలుసుకొన్నారు. అదే విధంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ సకాలంలో సిలబస్ పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఈబీ దాడిలో 300లీటర్ల నాటుసారా స్వాధీనం

విశాలాంధ్ర-కురుపాం: పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మరియు అడిషనల్ ఎస్పి ఓ దిలీప్ కిరణ్ ఆదేశాల మేరకు కురుపాం ఎస్.ఈ.బి పోలీసులకు ముందస్తు సమాచారము అందడంతో చినమేరంగి పోలీసులతో కలిసి జియ్యమ్మవలస మండలం చినమేరంగి గ్రామంలో శుక్రవారం ఉదయంకార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించినాటుసారా స్థావరాలపై దాడి చేశారు ఈ దాడిలో బొత్స పద్మ అనే మహిళ వద్ద (6 కెన్లు) 120 లీటర్లులిమరియు,బొమ్మాళి రాజేశ్వరరావు వద్ద 180 లీటర్లు మొత్తం 300 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు కురుపాం ఎస్ఈ.బి. ఎస్ఐ. బి.వి.నాగ భూషణ్‌రావు తెలిపారు. ఈ దాడుల్లో డిటిఎఫ్. ఎస్.ఐ జె.రాజశేఖర్, ఎం.రవి ప్రసాద్, చినమేరంగి సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా కిట్లను సచివాలయంలకు అందజేత

విశాలాంధ్ర-సీతానగరం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈనెల 15నుండి ఫిబ్రవరి 3వరకు 50 రోజులపాటు పండుగ వాతావరణంలో నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రాకు సంబందించి 21 గ్రామ సచివాలయంలకు ప్రభుత్వం నుండి వచ్చిన క్రీడా సామాగ్రిని ఎంపిపి ప్రతినిధి బలగ శ్రీరాములు, జెడ్పీటీసీ బాబ్జి తదితరులు శుక్రవారం సాయంత్రం పంపిణీ చేశారు. స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో కిట్ల పంపిణి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 35గ్రామ పంచాయతీలలోగల యువతీ యువకులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని మండల నాయకులు,అధికారులు తెలిపారు. కార్యక్రమం ద్వారా 15ఏళ్లు నిండిన యువతీ యువకులంటా గ్రామ/వార్డు సచివాలయంలో రిజిస్ట్రేషన్ ను ఈనెల13లోగా చేసుకోవాలని తెలిపారు. క్రీడలద్వారా గ్రామస్థాయినుండి రాష్ట్రస్థాయిలోని యువతలోఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, వారిలో ప్రతిభను వెలికి తీయడం, జాతీయ,అంతర్జాతీయ క్రీడా వేదికలో మనయువత నిలబడి ఉంచడానికి ప్రభుత్వం కల్పిస్తున్న మంచి అవకాశమని తెలిపారు. దీనిద్వారా క్రికెట్, వాలీబాల్,కబడ్డీ, ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్ లలోపోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబందించి పాటశాలలకు, సచివాలయాలకు పెద్దఎత్తున క్రీడాసామాగ్రిని కూడా ప్రభుత్వం అందజేసినట్లు తెలిపారు. అన్నివర్గాల యువతీ యువకులు ఆడుదాం అంధ్రాకు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. గ్రామ/వార్డు సచివాలయంలలో ఉన్న చదువుకున్నవారు, చదువులేని యువతీ యువకులు సైతం అర్హులేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములు, జెడ్పీటీసీ బాబ్జి, ఎంపిడిఓ ప్రసాద్, ఈఓపిఆర్డీ వర్మ, ఉన్నత పాఠశాల హెచ్ ఎం ఇల్లా ప్రసన్న లక్ష్మి, మండల పరిషత్ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు వెంకట రావు,శ్రీనివాసరావు, పీటర్ పాల్,మురళి, కామేశ్వరరావు,మనోహర్, వెంకట నాయుడు, వెంకటలక్ష్మీ, గౌరీశ్వరి, దన లక్ష్మి,మోహనరావు, సంతోష్ కుమార్, పాటశాల ఉపాధ్యాయ సిబ్బంది, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈఈ క్షమాపణ చెప్పాలి : కార్యాలయం ఎదుట పాత్రికేయుల నిరసన

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/ బెలగాం: జిల్లా కేంద్రమైన పార్వతీపురం పట్టణంలో ఉన్న విద్యుత్ శాఖ కార్యాలయంనకు వార్త సేకరణకు వెళ్లిన ముగ్గురు పాత్రికేయులను ఎలక్ట్రికల్ ఈఈ వి.వెంకటకిషోర్ దుర్భాషలాడిన సంఘటన చోటు చేసుకుంది. శుక్రవారం పార్వతీపురం విద్యుత్ శాఖలో ఉన్న ఉద్యోగి జె.ఆనందరావు తన పదోన్నతికి సంబంధించి అన్యాయం జరిగిందని కార్యా లయ ఆవరణలో ఈఈ కారు వద్ద కార్యాలయం ఆవరణలో యూనియన్ నాయకులతో కలసి నిరసన వ్యక్తం చేస్తుండగా సమాచారం తెలుసుకున్న ముగ్గురు పాత్రికేయులు ఈ విషయమై ఈఈ కిషోర్ ను వివరణ అడిగేందుకు కార్యాలయంలోకి వెళ్లడంతో ఈఈ పాత్రికేయులతో దురుసుగా మాట్లాడారు. దీనిపై ఈఈ క్షమాపణ చెప్పాలని పాత్రికేయులు కార్యాలయం బయట నిరసన వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకున్న పట్టణ సీఐ పివివిఎస్ఎన్ క్రిష్ణారావు పాత్రికేయులను, విద్యుత్ ఈఈ ని పట్టణ పోలీస్ స్టేషన్ కు పిలిచి మాట్లాడారు. పాత్రికేయులు పట్టణ పోలీస్‌స్టేషన్లో ఈఈపై ఫిర్యాదు చేశారు.

గ్రంధాలయానికి రీడింగ్ ఛైర్స్ సూపర్‌వైజర్ కోన దేవి అందజేత

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట శాఖా గ్రంధాలయానికి రూ.6వేలు విలువ గల ఆరు రీడింగ్ ఛైర్స్, ప్లాంక్స్ ను ఐసీడీఎస్ సూపర్వైజర్ కోన దేవి వితరణగా శుక్రవారం అందజేశారు. సూపర్వైజర్ దేవిని పాఠకులు, లైబ్రేరియన్ దామోదర శ్రీధర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

నిధుల సేకరణపై కార్యదర్శులు అవగాహనతో ఉండాలి

ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు

విశాలాంధ్ర-వేపాడ: గ్రామ పంచాయతీలకు నిధులు సేకరణ, విధులు నిర్వహణపై గ్రామ కార్యదర్శులు పూర్తిస్థాయిలో అవగాహనతో ఉండాలని ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు అన్నారు. నిధులు సేకరణపై శుక్రవారం పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించడంలో పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర పోషించాలన్నారు. అంకితభావంతో పనిచేసి సహకరించిన నాడేనిధులు సేకరణ సంక్షేమ పథకాల అమలు జరిగి ప్రభుత్వానికి మంచి పేరు దక్కుతుందన్నారు. మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రామ సచివాలయ సిబ్బంది విధులు నిర్వహణలో పూర్తిస్థాయిలో గ్రామ కార్యదర్శులు బాధ్యత వహించాలన్నారు , ఎంపీడీవో పట్నాయక్, హౌసింగ్ డిఈ శ్రీనివాష్, ఈవో పీఆర్డి, వాళ్ల శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధిలో కార్యదర్శిలే కీలక పాత్ర

వైస్ ఎంపీపీ సారికి ఈశ్వరరావు

విశాలాంధ్ర-మెంటాడ: పంచాయతీలు అభివృద్ధి విషయంలో గ్రామ కార్యదర్శిలు కీలకపాత్ర వహించాల్సి వస్తుందని అందుకు ప్రతి ఒక్క కార్యదర్శి తనదైన శైలిలో కృషి చేయాలని వైస్ ఎంపీపీ సారికి ఈశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల అభివృద్ధి కార్యాలయం లో పంచాయతీ విస్తరణ అధికారిని విమల కుమారి అధ్యక్షతన కార్యదర్శిలతో సమావేశం జరిగింది .ఈ సమావేశంలో ఈశ్వరరావు మాట్లాడుతూ ప్రజా ప్రతినిదులతో ప్రస్తుత పరిపాలన కొనసాగుతుందని అందుకు అనుగుణంగా ప్రతి కార్యదర్శి నడుచుకోవాలని పంచాయితీలకు ఆదాయ రాబడి ఖర్చులు సమతూక0 చేసుకొని పంచాయతీల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో త్రివిక్రమ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధి చేయడంలో ముందంజ లో ఉందని రాష్ట్ర అభివృద్ధిలో పంచాయతీలే పట్టుబొమ్మలని కార్యదర్శి ప్రభుత్వ నిబంధనల మేరకు పని చేస్తూ గ్రామపంచాయతీ అభివృద్ధి చేయడానికి అవసరమైన వసతులను సమకూర్చుకోవాలని అందుకొరకు కార్యదర్శులకు జిల్లా కేంద్రంలో ఐదు రోజుల శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందని శిక్షణ పొందిన కార్యదర్శులు పరిపాలన విధానం సమస్యల మీద మార్గ నిర్దేశం చేసుకోవడం వార్డ్ మెంబర్ల సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసుకుని అభివృద్ధి విషయంలో సంయుక్తులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ విస్తరణ అధికారి విమల కుమారి పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయాలకు సంబంధించి వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిహెచ్ సి సిబ్బందికి పెండింగ్ జీతాలు చెల్లించాలి



విశాలాంధ్ర-నెల్లిమర్ల: సిహెచ్ సిలో పనిచేస్తున్న సిబ్బందికి పెండింగ్ జీతాలు తక్షణమే చెల్లించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ డిమాండ్ చేశారు. నెల్లిమర్ల సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద శుక్రవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బుగత అశోక్ మాట్లాడుతూ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్, సెక్యూరిటీ గార్డులు, సూపరువైజర్లకి గత రెండు నెలలుగా జీతాలు అందక అవస్థలు పడుతున్నారని చెప్పారు. క్రిస్టమస్, సంక్రాంతిని దృష్టిలో ఉంచుకుని తక్షణమే జీతాలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నెల్లిమర్ల నియోజకవర్గ కార్యదర్శి తాళాడ సన్నిబాబు, మండల కార్యదర్శి మొయిద పాపారావు పాల్గొన్నారు.

దాతల సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-గజపతినగరం: మండలంలోని తుమ్మకాపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు దాతలకు సేవలు అందించడం అభినందనీయమని ఆ గ్రామ సర్పంచ్ బెల్లాన త్రినాథరావు అన్నారు శుక్రవారం గ్రామ వైసిపి నేత మండల గోవింద తన కుమారుడు రవితేజ జ్ఞాపకార్థం గ్లాసులు ప్లేట్లు అందించ గా సహాయస్ఫూర్తి ఫౌండేషన్ వారు బ్యాగులు కుర్చీలు అందించారు ఉపసర్పంచ్ బెల్లాన గౌరి నాయుడు అంగన్వాడి కార్యకర్త ఎం సుభాషిని కార్యదర్శి రేవంత్ పాల్గొన్నారు.

రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలి



విశాలాంధ్ర-నెల్లిమర్ల: రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎం పూర్ణిమ కోరారు. నెల్లిమర్ల ఎంపీడీఓ కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా మండల సమావేశం అధ్యక్షులు జమ్ము అప్పలనాయుడు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఇంతవరకూ 4895 ఎకరాలలో ఈ పంట నమోదు చేసినట్లు చెప్పారు. మినుము, పెసర, రాగులు, వరి, వరి, వేరుశనగ పంటలు వేసిన రైతులు రైతుభరోసా కేంద్రాలలో ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. వరి క్వింటాకు సాధారణ రకానికి రూ.2183, ఎ గ్రేడ్ రకానికి రూ.2203 ప్రభుత్వం మద్దతు ధర చెల్లించనున్నట్లు చెప్పారు.

టీడీపీని ఆదరించండి : కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: టీడీపీ ని ఆదరించాలని, అనుభవజ్ఞులైన చంద్రబాబు నాయుడుతో అభివృద్ధి సాధ్యమని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి కోరారు. టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు జీ.ఎస్.నాయుడు ఆధ్వర్యంలో శృంగవరపుకోటలోని శివాలయం వీధిలో శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి, బూత్ కన్వీనర్ బిడిగంటి నాగరవీంద్ర, యూనిట్ ఇంఛార్జ్ సరిపల్లి రామకృష్ణ సారథ్యంలో గురువారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ భాగంగా ఇంటింటికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రజలకు మినీ మేనిఫెస్టో పథకాల గురించి వివరించారు. పట్టణంలో ఉన్న ప్రతీ క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్ల పరిధిలో ఉన్న ఓటరు జాబితాలను పరిశీలించి దొంగ ఓట్లను గుర్తించాలని, టీడీపీ సాను భూతిపరుల ఓట్లను తొలగిస్తే, వాటిని మరల చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో శృంగవరపుకోట మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు జీ.ఎస్.నాయుడు, క్లస్టర్ ఇంఛార్జ్ & విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు,ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి చక్కా కిరణ్‌కుమార్, బుత్తల సన్యాసిరావు,బోనంగి జ్యోతి పాల్గొన్నారు.

టిడిపి నాయకుల భవిష్యత్తుకే గ్యారెంటీ లేదు.. మన భవిష్యత్తుకు వారేమి గ్యారెంటీ ఇస్తారు?

జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-గుర్ల: మండలంలో పెద్ద బంటు పల్లి గ్రామంలో గ్రామ సచివాలయం నూతన భవనాన్ని ప్రారంభోత్సవం చేసిన విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అనంతరం ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి గ్రామ సచివాలయ పరిధిలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా 18.76కోట్ల రూపాయలు నగదు లబ్ది యొక్క బోర్డును ఆవిష్కరించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మొదలుపెట్టారు.ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి చిన్న శ్రీను గారు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు గాంధీజీ కలల కన్నా గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేస్తూ ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయ వ్యవస్థ మరియు వాలంటీర్ వ్యవస్థను రూపొందించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అవినీతిరహితంగా నేరుగా లబ్ధిదారుల యొక్క ఖాతాలోకి జమ చేస్తూ రాష్ట్రంలో సువరిపాలనవరిపాలన సాగిస్తున్నారని తెలుపుతూ.. ఈ నాలుగున్నర సంవత్సరాలలో పెద్ద బంటుపల్లి రాబా సచివాలయ పరిధిలో సుమారు 18.76కోట్ల రూపాయలు నగదు నేరుగా వారి ఖాతాల్లోకి వివిధ సంక్షేమ కార్యక్రమాల రూపంలో జమ చేయడం జరిగిందని తెలిపారు.వచ్చే జనవరి నెలలో అవ్వ తాతలకు ఇచ్చే పెన్షన్ ని 3 వేలకు చేస్తామని ప్రస్తావిస్తూ.. జగన్మోహన్ రెడ్డి గారు తన పాదయాత్రలో అక్కాచెల్లెమ్మలకు ఇచ్చిన హామీ మేరకు నాలుగో విడత వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత పథకాల ద్వారా వారి ఖాతాల్లోకి డబ్బు జమ చేసి తాను అక్కాచెల్లెమ్మలకు ఇచ్చిన హామీను పూర్తిగా నెరవేర్చబోతున్నారని ఆయనను మళ్ళీ మనం గెలిపించుకొని ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో మాయ, మోసపూరిత హామీలుతో తెలుగుదేశం నాయకులు భవిష్యత్తుకు గ్యారెంటీ అనే నినాదంతో గ్రామాల్లోకి వస్తారని వాళ్ల భవిష్యత్తుకే వారికి గ్యారెంటీ లేదు మన భవిష్యత్తుకు వారు ఏమి గ్యారెంటీ ఇస్తారు అని అన్నారు.ఈ సమావేశంలో ఎంపీపీ పొట్నూరు ప్రమీల, వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్నూరు సన్యాసినాయుడు, పలాస నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు కెవి సూర్యనారాయణ రాజు (పులి రాజు), జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, ఎంపీడీవో కళ్యాణి, ఎమ్మార్వో పద్మావతి, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జమ్ము స్వామి నాయుడు, జిల్లా పశు సంవర్ధక చైర్మన్ బెల్లనా బంగారునాయుడు, వైస్ ఎంపీపీ తిరపతిరావు, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు మధుసూదన్ రావు,స్థానిక సర్పంచ్ సతీష్, ఎంపిటిసి కంకణాల రమణ ,గౌరీశ్వరి, మండలంలో గల ప్రజాప్రతినిధులు, మండల అధికారులు పాల్గొన్నారు.

10న కామాక్షి నగర్లో తూర్పుకాపుల కార్తీక సమారాధన

విజయవంతం చేయాలని వేదిక పిలుపు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : తూర్పు కాపులందరూ ఈనెల పదవ తేదీ ఆదివారం జరగనున్న తూర్పు కాపు సామాజిక వర్గ కార్తీక సమారాధన కార్యక్రమాన్ని తూర్పుకాపులంతా హాజరై విజయవంతం చేయాలని తూర్పుకాపు సామాజిక వేదిక ఆహ్వానం పలికింది. శుక్రవారం తూర్పు కాపు సామాజిక వేదిక భవనంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రొంగలి రామారావు,ప్రధాన కార్యదర్శి ముదిలి నాగభూషణం, ముఖ్య సలహా దారు గిరడ అప్పలనాయుడు తదితరులు మాట్లాడారు. విజయనగరం, మన్యం, శ్రీకాకుళం, విశాఖపట్నం తూర్పు కాపులంతా ఐక్యంగా ఈ కార్తీక సమారాధన(పిక్నిక్)కు హాజరవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్తీక సమారాధన ఏ వర్గాలకి అతీతం కాదని, కేవలం తూర్పుకాపులంతా ఐక్యం కావాలన్న ఆకాంక్షతో ఈ సమారాధన నిర్వహించనునట్లు తెలిపారు.ఈ సమారాధన కార్యక్రమంలో పల్సర్ బైక్ రమణ బృందం చే రేలా రేలా రే కార్యక్రమం, మహిళలకు హౌసీ, ఆటల పోటీలతో పాటు తో పాటు తూర్పు కాపు వధూవరుల వివాహ పరిచయ వేదిక, మెడికల్ క్యాంపు వంటి కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కోసం కొద్దీ మందిని మాత్రమే స్వయంగా కలిసి జిల్లా కమిటీ ఆహ్వానించామని, సమయాభావం వల్ల ఎక్కువ మందిని కలువలేకపోయినందున అన్యధాభావించవద్దని కోరారు. మీడియా ద్వారా తెలియచేస్తున్న ఈ ఆహ్వానాన్ని మన్నించి తూర్పు కాపు సామాజిక వర్గ ప్రజలంతా కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంకి హాజరై తమ ఐకమత్యంను చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తూర్పు కాపు సామాజిక వేదిక ఉపాధ్యక్షులు అంబళ్ల అప్పలనాయుడు, పిన్నింటి చంద్రమౌళి, కోశాధికారి తాటికాల వెంకట రమణ, లీగల్ సలహాదారు చందక చిన్న, ముఖ్య సలహాదారులు పిన్నింటి సూర్య నారాయణ, నడిపిల్లి ఆదినారాయణ, ఆర్లి కృష్ణారావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మజ్జి అప్పారావు, కార్యవర్గ సభ్యులు దొంతల శ్రీనివాస్ రావు, సంగంరెడ్డి సాంబ, పెదమజ్జి సత్యనారాయణ, పత్తిగిల్లి రామారావు, చెల్లూరి రమణ తదితరులు పాల్గొన్నారు.

వీలుపర్తికి నేడు కేంద్ర రైల్వేమంత్రి అశ్విని శ్రీవైష్ణవ్ రాక

వికసిత్ భారత్ సంకల్పయాత్రలో పాల్గొననున్న మంత్రి

పర్యటన ఏర్పాట్లును పరిశీలించిన జేసీ మయూర్ అశోక్

త్వరితగతిన పనులను పూర్తి చేయాలని జేసీ ఆదేశం

విశాలాంధ్ర-వేపాడ: వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర రైల్వే మంత్రి అశ్విని శ్రీవైష్ణవ్ మండలంలోని వీలుపర్తి గ్రామానికి శనివారం ఉదయం 10గంటలకు రానున్నారు. ఆయనతో పాటు విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు, జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, పలువురు జిల్లా అధికారులు వీలుపర్తి రానున్నారు. కాగా మంత్రి పర్యటనలో భాగంగా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ వీలుపర్తి విచ్చేసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు జిల్లా, మండల స్థాయి అధికారులతో మాట్లాడుతూ మంత్రి పర్యటన ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు దొర్లకుండా చూడాలన్నారు. అలాగే వేదిక ఆవరణలో ఏర్పాటు చేయనున్న 13స్టాల్స్ వివరాలను ఎంపీడీఓ పట్నాయక్ ను అడిగితెలుసుకున్నారు.అలాగే మధ్యాహ్నం భోజన వసతికి సంబంధించి అప్పారావు సైట్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ డిఓ నిర్మలాదేవి, ఆర్డీఓ సూర్యకళ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఎస్ భాస్కరరావు, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ అప్పలరాజు, ఆర్ డబ్ల్యూఎస్ సూపరెండెంట్ ఇంజనీర్ ఉమా శంకర్, ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు,మండల తహసిల్దార్ ప్రసన్నకుమార్, ఎంపీడీఓ పట్నాయక్ లతో పాటు మండల, గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు మంత్రి పర్యటన ఏర్పాట్లలో తలమునకలయ్యారు.

జగనన్నపాలనలో ఏరైతుకూ అన్యాయం జరగదు : ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలో జగనన్న పాలనలో ఏఒక్కరైతుకు అన్యాయం జరగదని, ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని ఎస్‌కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మిచౌంగ్ తుఫాను కారణంగా నష్టపోయిన కలగాడ పంచాయతీ పరిదిలోని మామిడిపల్లి గ్రామ పొలాల్లో పర్యటించిన ఎమ్మెల్యే రైతులను ఓదార్చారు. గత ప్రభుత్వాల మాదిరి తమది మాటల ప్రభుత్వం కాదని, రైతు బాంగుంటేనే దేశం బాగుంటుందని నమ్మి రైతులకు న్యాయం చేసే ప్రభుత్వం మన జగన్ ప్రభుత్వం అన్నారు. రైతులతో మాట్లాడిన ఆయన మీకు అండగా మేమున్నామని అధైర్య పడవద్దని అన్నారు. అనంతరం స్థానిక తహశీల్దార్ జి. హేమంత్‌కుమార్‌ను, వ్యవసాయాధికారి పి. కిరణ్‌కుమార్‌తో మాట్లాడి మండలంలో జరిగిన పంట నష్ట తీవ్రతను తెలుసుకున్నారు. నష్టపోయిన ప్రతీ రైతుకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొర్లె రవికుమార్, డిసిసిబి డైరక్టర్ పొంద్రంకి సంజీవి, మాజీ ఎంపిపి సూరిబాబురాజు, వైస్‌ఎంపిపి గేదెల వెంకటరావు, అలమండ ఉపసర్పంచ్ లగుడు దేముడు తదితరులు పాల్గొన్నారు.

బిఎన్ఆర్ ఆశ్రమంలో వృద్దులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-జామి: మండలంలోని అట్టాడ గ్రామంలో ఉన్న బిఎన్ఆర్ ఆశ్రమంలోని వృద్దులకు శుక్రవారం దుప్పట్లు, తువ్వాళ్లను పంచిపెట్టారు. యువపారిశ్రామిక వేత్తగా ఎదిగిన సుగర్‌ఫ్యాక్టరీకి చెందిన ఆళ్ల లక్ష్మణకుమార్(సుధీర్) ఏడాది క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆయన ప్రధమవర్ధంతిని పురస్కరించుకుని ఆయన స్నేహితులు అంతా కలిసి బిఎన్ఆర్ ఆశ్రమమంలో సంతాప సభ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ చేతుల మీదుగా వృద్దులకు దుస్తులను అందజేసారు. ఈసందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ ప్రతీ ఏటా స్నేహితుని జ్ఞాపకార్ధం సేవా కార్యక్రమాలను చేయడం మంచి నిర్ణయమని స్నేహబృందాన్ని అభినందించారు. ఈకార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు భీంపల్లి భాస్కరరావు, రెడ్డిపల్లి శ్రీను, సారిక చిట్టెమ్మ, లక్ష్మీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వికసిత్ భారత్ సంకల్పయాత్ర

వేపాడ వల్లంపూడిలలో పథకాలపై డిజిటల్ దృశ్యాల ప్రదర్శన

విశాలాంధ్ర-వేపాడ: కేంద్రప్రభుత్వ సౌజన్యంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పేరిట మండల కేంద్రం వేపాడ, వల్లంపూడి గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీలుగా ప్రదర్శించిన డిజిటల్ దృశ్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సినిమా ప్రదర్శనలో కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రజల కోసం అమలుచేస్తున్న సురక్షబీమా, జీవనజ్యోతి బీమా, జన్ ధన్ ఖాతాలు, గృహ నిర్మాణం, ఉచిత ఉజ్వలా గ్యాస్ కనెక్షన్లు, జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కొళాయిలు,రైతులకు ప్రతి ఏటా 6వేల కోట్ల రూపాయల ఆర్థికసాయం,13.5కోట్ల మందికి పైగా పేదరిక నిర్మూలన, విద్య, వైద్యం వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్న విషయాలను డిజిటల్ సినిమా ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ కోట నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ యలమంచిలి ప్రసాద్, మాజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి దొడ్డి సూర్యారావు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ప్రసన్నకుమార్,ఎంపీడీఓ పట్నాయక్, వైస్సార్ క్రాంతిపథం ఏపీఎం రొంగలి శ్రీనివాసరావు, ఉపాధిహామి ఏపీఎం ఆదిలక్ష్మి, గృహనిర్మాణ శాఖ ఏ.ఈ గంటా అప్పలనాయుడు,పంచాయతీ విస్తరణ అధికారిణి ఉమా, ఉత్తరాంధ్ర మాలమహానాడు అధ్యక్షులు గొల్ల ఈశ్వరరావు,ఎంఈఓ బాల భాస్కరరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, డ్వాక్రా మహిళలు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్.కోట శ్రీనివాస కాలనీలో బాబు ష్యురిటి భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణంలోని శ్రీనివాస కాలనీలో ష్యురిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం టీడీపీ ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షుడు జీ.ఎస్.నాయుడు అధ్యక్షతన జరిగింది. శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి ఆదేశాల మేరకు బూత్ కన్వీనర్ గుడుపు బ్రహ్మాజీ, పెదగాడ లక్ష్మి, యూనిట్ ఇంఛార్జ్ సరిపల్లి రామకృష్ణ సారథ్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రజలకు మినీ మేనిఫెస్టో పథకాల గురించి వివరించారు. ఇంకా రెండు రోజులు మాత్రమే గడువు ఉంది. కావున పట్టణంలో ఉన్న ప్రతీ క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్ల పరిధిలో ఉన్న ఓటరు జాబితాలను పరిశీలించి దొంగ ఓట్లను గుర్తించాలని, టీడీపీ సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తే, వాటిని మరల చేర్పించాలని సూచించారు. త్వరగా కొత్త ఓట్లపైన ప్రత్యేకంగా దృష్టి సారించాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు జీ.ఎస్.నాయుడు, క్లస్టర్ ఇంఛార్జ్ & విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు, వార్డు మెంబెర్ గుడుపు నాగమణి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

కంపు కొడుతున్న గ్రామాలూ ... పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-పూసపాటిరేగ: ఎక్కడకి వెళ్లిన ముక్కు మూసుకోని వెళ్ళాల్సిందే మండలంలో కొన్ని గ్రామాలూ ప్రత్యేకించి ఆరు బయట మల విసర్జనతో రహదారులు కుళ్లి కంపు కొడుతున్నాయి. మండల అధికారులు కానీ గ్రామంలో ఉన్న అధికారులు కూడా పట్టించుకోవడం లేదు. చెత్త పన్ను వేసి రెండు ప్లాస్టిక్ డబ్బాలు పంచి , మా పని అయిపోయింది అని ఊరుకున్నారు. మండలం లో ఈ తరహాలో రెల్లివలస, వెంపడాం, గుంపాం, పతివాడ, పూసపాటి రేగ, కనిమెళ్ళ వంటి గ్రామాల దారిలో ఎవరైనా వెళ్ళాలి అంటే ముక్కు మూసుకొని ఊపిరి బిగపెట్టుకొని ప్రయాణం చేయాలి. మరికొన్ని గ్రామాలూ లో డ్రైనేజీ వేవస్థ లేక మురికి నీరు పోవుటకు సొంతంగా ఏర్పాటు చేసుకున్న కాలువలు శుభ్రంచేయక మురికి పేరుకుపోయి రోడ్డుమీదకు వస్తుంది .రోజు వాటిని చూసుకొని వెళ్తున్న గ్రామా అధికారులు వాటిని పట్టించుకోవటం లేదు మండలంలో కందివలస, గోవిందపురం, చింతపల్లి, కుమిలి, కొల్లాయివలస, వెల్దురు, నడిపిల్లి, కోనాడ లాంటి పెద్ద గ్రామాలూ ప్రజలు ఈ కష్టాలు అనుభవిస్తున్నారు మురికి ఎక్కువగా ఉండి దోమలు, కీటకాలు పెరిగిపోయాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.ఈ విషయంపై ఎంపిడిఓ ఎం.రాధిక దేవిను ప్రశ్నించగా అన్ని పంచాయితీలలో కాలువలు శుభ్రపరిచే కార్మికులు లేరని వాటి కోసం అదనంగా డబ్బులు చెల్లించవలసి వస్తుందని. కొన్ని పంచాయితీలలో నిధుల కొరత కారణంగా కూడా జాప్యం జరుగుతుందని తెలిపారు.

తుఫానుకు పంట నష్టపోయిన రైతులను కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-బొబ్బిలి: నియోజకవర్గం బాడంగి మండలం బొత్సవానివలస పంచాయతీలో గల హరిజన పాల్తేరు గ్రామంలో మిచాంగ్ తుఫాను వలన పంట నష్టపోయిన రైతులను టిడిపి మాజీ ఎమ్మెల్యే తెంటు.లక్ష్మంనాయుడు , టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబినాయన లు బాడింగి మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో కలసి వారిని పరామర్శిస్తూ పంట పొలాలలోకి వెళ్లి పూర్తిగా తడిసిపోయి పాడైపోయినటువంటి వరి పంటను పరిశీలిస్తూ మడులలో నిలిచిపోయిన నీటి వలన మడులలో ఉన్న వరి పంట మొత్తం తడిసిపోయిన వరి పంట లను పరిశీలన చేశారు. ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించి ఈ విధంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం గుర్తించి వారికి వెంటనే తగిన నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

పెదమరికిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండలంలోని పెదమరికి గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. పార్వతీపురం మన్యం జిల్లాప్రధాన కార్యదర్శి పి అప్పారావు హాజరై మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా బ్రోచర్స్ బుక్స్ క్యాలెండర్సు ప్రజలకు పంపిణీ చేసి దీని ఆవస్యకతను వివరించారు.

వికసిత్ భారత్ లో భాగంగా వీలుపర్తిలో పలు కార్యక్రమాలు

కంద్ర ప్రభుత్వ పథకాలపై స్టాల్స్ ఏర్పాటు

ఆరోగ్య శిబిరం, ఆధార్ నమోదు శిబిరం ఏర్పాటు

ప్రధాన మంత్రి నరేంద్రమోడి సందేశం ప్రత్యక్షప్రసారం

కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి వెల్లడి

విజయనగరం/వేపాడ: విజయనగరం జిల్లాలోని వేపాడ మండలం వీలుపర్తిలో శనివారం నిర్వహించనున్న వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు జరుగుతున్న పలు పథకాలపై స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి వెల్లడించారు. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమాచారం అందించేందుకు పది స్టాళ్లను ఆయా ప్రభుత్వ శాఖల ద్వారా ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు.ఉజ్వల యోజన పథకం కింద వంటగ్యాస్ కనెక్షన్ పొందేందుకు అర్హులైన లబ్దిదారులు నమోదు చేసుకొనేందుకు ఒక స్టాల్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.ఆధార్ నమోదు శిబిరం కూడా ఇందులో భాగంగా ఏర్పాటు చేస్తున్నామని, ఆధార్‌లో మార్పులు చేర్పులు చేసుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మధుమేహం, క్షయ, రక్తహీనత, అధిక రక్తపోటు వంటి వ్యాధుల స్క్రీనింగ్ కు ఒక శిబిరం నిర్వహిస్తామన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం స్టాల్ సహా, జెనరిక్ ఔషధాల విక్రయానికి సంబంధించి పి.ఎం.జన ఔషధి స్టాల్ కూడా ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. పి.ఎం.పోషణ్ అభియాన్ పై మహిళాశిశు సంక్షేమశాఖ ద్వారా, గ్రామంలోని భూరికార్డుల శతశాతం డిజిటలైజేషన్‌కు సంబంధించిన మ్యాప్‌లు రెవిన్యూశాఖ ద్వారా ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. వ్యవసాయానికి సంబంధించి ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ వ్యవసాయంపై స్టాల్స్, భూ ఆరోగ్య కార్డులపై, పి.ఎం.కిసాన్, కిసాన్ క్రెడిట్ కార్డులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేస్తామన్నారు.బ్యాంకుల ద్వారా అమలు జరిగే వివిధ కేంద్ర పథకాలపై ఆయా బ్యాంకులు కూడా స్టాల్స్ నిర్వహిస్తాయని పేర్కొన్నారు. ఆయా కేంద్ర పథకాల లబ్దిదారులతో కేంద్రమంత్రి ముఖాముఖి మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకుంటారని చెప్పారు. దేశ రాజధాని న్యూఢిల్లీ నుంచి ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడి ఆయా పథకాల లబ్దిదారులను ఉద్దేశించి ఇచ్చే సందేశాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. వీలుపర్తిలో శనివారం ఉదయం 9 గంటల నుంచే ఈ కార్యక్రమాలన్నీ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

మలిచెర్లలో తుపానుకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన టీడీపీ పొలిట్‌బ్యూరో అశోక్



విశాలాంధ్ర-విజయనగరం టౌన్: తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు శుక్రవారం విజయనగరం మండలం మలిచెర్ల గ్రామంలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంటను నష్టపోయిన రైతులతో అశోక్ గజపతి రాజు గారు మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని, రైతులు పంటను కోల్పోయి ఆవేదనలో ఉంటె పుండు పై కారం చల్లినట్టు రైతులకు ప్రభుత్వం ఉచిత సలహాలు ఇస్తున్నారని మండిపడ్డారు. అయినప్పటికీ ప్రతిపక్ష పార్టీగా ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని, కానీ ఈ ప్రభుత్వం వారి బాధ్యతను నిర్వహిస్తుందన్న ఆశ తమకు లేదని విమర్శించారు. కాబట్టి బాధ్యత లేని ఈ ప్రభుత్వాన్ని ప్రజలు ఎంత తొందరగా పంపిస్తే రాష్ట్రానికి అంత మంచిదని, ఎప్పుడు అవకాశం వచ్చినా ప్రజలు సద్వినియోగం చేసుకుంటారని ఆకాంక్షించారు.

పోక్సో కేసులో నిందితుడికి 20సం॥ల కఠిన కారాగారం, రూ.2వేలు జరిమానా

జిల్లా ఎస్పీ దీపిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయనగరం జిల్లా గుర్ల పోలీసు స్టేషనులో 2023 సంవత్సరంలో నమోదైన పోక్సో కేసులో నిందితుడైన గుర్లమండలం గరికివలస గ్రామానికి చెందిన గుమ్మిడి ఆదినారాయణ (36)కు ప్రత్యేక పోక్సో న్యాయస్థానం 20 సం.ల కఠిన కారాగార శిక్ష, రూ. 2000/-లు జరిమానా విధిస్తూ శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించినట్లుగా జిల్లా ఎస్పీ ఎం. దీపిక తెలిపారు.గుర్ల మండలం గరికివలస గ్రామానికి చెందిన నిందితుడు గుమ్మిడి ఆదినారాయణ (36 సం॥లు) అనే వ్యక్తి ఒక మైనరు బాలికపై లైంగిక నేరంకు పాల్పడినట్లుగా బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో దిశ మహిళా పోలీసు స్టేషనులో ఫిబ్రవరిలో పోక్సో చట్టం ప్రకారం దిశ ఎస్ఐ ఎన్. పద్మావతి కేసు నమోదు చేయగా, అప్పటి దిశ మహిళా పిఎస్ డిఎస్పీ ఎం. వెంకటేశ్వర్లు దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి, న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. ఈ కేసును ప్రాధాన్యత కేసుల జాబితాలో చేర్చి, 9మాసాల్లోనే ప్రాసిక్యూషను పూర్తి అయ్యేవిధంగా చర్యలు చేపట్టామన్నారు. నిందితుడు గుమ్మిడి ఆదినారాయణ (36 సం.లు) మైనరు బాలికపై అత్యాచారంకు పాల్పడినట్లుగా నేరం రుజువు కావడంతో స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె.నాగమణి నిందితుడికి 40సం.లు కఠిన కారాగారం మరియు రూ.2000/-ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారన్నారు. నిందితుడు పాల్పడిన సెక్షను 376 (ఎబి) ఐపిసి నేరానికి 20సం. లు కఠిన కారాగార శిక్షరూ. 1000/-లు జరిమానా, అదే విధంగా సెక్షన్స్ 6, 5 (ఎం) పోక్సో చట్ట ప్రకారం నేరంకు పాల్పడినందుకుగాను 20 సం.లు కఠిన కారాగార శిక్ష మరియు రూ. 1000/-ల జరిమాన విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ ఎం. దీపిక తెలిపారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసువారి తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు మావూరి శంకరరావు వాదనలు వినిపించగా, దిశ మహిళా పోలీసు స్టేషను ప్రస్తుత డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఇన్స్పెక్టరు బి. నాగేశ్వరరావు పర్యవేక్షణలో కోర్టు హెడ్ కానిస్టేబులు బి.దివ్యజ్యోతి, సి.ఎం.ఎన్. హెచ్సి రామకృష్ణ సాక్షులను కోర్టులో హాజరుపర్చారన్నారు. నిందితుడు శిక్షలను ఏక కాలంలో అనుభవించాలని, తీర్పులో వెల్లడించారన్నారు. పోక్సో కేసులో త్వరితగతిన నిందితుడికి శిక్ష పడే విధంగా వ్యవహరించిన దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ అధికారులను జిల్లా ఎస్పీ ఎం.దీపిక అభినందించారు.

గుమ్మిడి ఆదినారాయణ

రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

చిన్న పిల్లలు వైద్యులు వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : యువత అపోహాలు విడనాడి రక్తదానం ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించి రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి అని ప్రముఖ చిన్నపిల్లలు వైద్య నిపుణులు, వెంకటపద్మ ఫౌండేషన్ అధినేత డాక్టర్ ఎం.వెంకటేశ్వరావు తెలిపారు. శుక్రవారం స్థానిక హెచ్.ఎఫ్.సి. బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరాన్నికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో ఉన్న అనేక అపోహాలు వల్ల రక్తదానం కి ఎవరు ముందుకు రావడం లేదు అని, సరైన సమయానికి రక్తం అందక భారతదేశం లో రోజుకి ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు అని తెలిపారు. యువత రక్తదానం సామాజిక బాధ్యతగా తీసుకొని ముందుకు వస్తే ఎన్నో ప్రాణాలు నిలబెట్టవచ్చు అని తెలిపారు. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి బలహీనత రాదు అని, అనారోగ్య సమస్యలు అసలే ఉండవు అని తెలిపారు. రక్తదానం ప్రక్రియ ఎటువంటి బాధాకరంగా ఉండదు అని తెలిపారు. రక్తాన్ని ఎక్కించుకోవడం వల్ల లేనిపోని జబ్బులు వచ్చే అవకాశం లేదు, రక్తం ఎక్కించేముందే అన్ని రకాల పరీక్షలు చేస్తారు అని తెలిపారు. 18 ఏళ్ళు నుండి 64 ఏళ్ళు వరకు ఎవరైనా రక్తదానం చేయవచ్చు అని తెలిపారు.
శరీరం లో 12.5 పాయింట్స్ దాటి రక్తం ఉన్న ఎవరైనా రక్తదానాన్ని చేయొచ్చు అని తెలిపారు. 12.5 గ్రామాలు కన్న తక్కువ రక్తం ఉన్నవారు చేయకుడదు అని, రక్తహీనత ఉన్నవారు మంచి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత అధిగమించవచ్చు అని తెలిపారు. కుటుంబ సభ్యులే పేషంట్ కు రక్తాన్ని దానం చేయడం కన్న ఇతర వ్యక్తులు దగ్గర నుండి తీసుకోవడం మంచిది అని , కుటుంబ సభ్యులు నుండి తీసుకోవడం వల్ల జెనీటికల్ ప్రోబ్లేమ్స్ వల్ల రియెక్షన్ వచ్చే అవకాశం ఉంది అని తెలిపారు. బీపీ, షుగర్ వంటి జబ్బులు ఉన్నపుడు అవి కంట్రోల్ ఉన్నప్పుడు చేయచ్చు అని, ఇన్సులిన్ తీసుకున్న వారు రక్తదానం చేయకుడదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఎం.సుధ కుమారి, సూర్యనారాయణ, బ్యాంక్ క్లస్టర్ హెడ్ సూర్య నదేళ్ల, బ్రాంచ్ మేనేజర్ వీర బాబు, ఆపరేషన్స్ మేనేజర్ సాయికుమార్ ముత్యాల, ఎన్.వి.ఎన్. బ్లడ్ బ్యాంక్ మేనేజర్ నాగేశ్వరరావు, ఇతర సిబ్బంది తదితరులు పోల్గొన్నారు.

పకడ్బందీగా 'ఆడుదాం ఆంధ్ర' జరపాలి

విశాలాంధ్ర - గజపతినగరం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర ను పగడ్బందీగా జరపాలని గజపతినగరం శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య అన్నారు శుక్రవారం గజపతి నగరం మండల పరిషత్ కార్యాలయంలో క్రీడా పరికరాలను కార్యదర్శులకు పంపిణీ చేశారు విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు వైసిపి నాయకులు బూడి వెంకటరావు కరణం ఆదినారాయణ మండల సురేష్ సామంతుల పైడిరాజు ఎంపీడీవో కొవ్వాడ కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు బాధల్లో ఉంటే 'ఆడుదాం ఆంధ్ర' అంటారా

విశాలాంధ్ర - గజపతినగరం : రాష్ట్రంలో రైతులు బాధల్లో ఉంటే ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రకి అంటారని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ కేఏ నాయుడు విమర్శించారు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు ప్రతి హెక్టారుకు 30000 రూపాయలు షరతులు లేకుండా అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అట్టాడ లక్ష్మీ నాయుడు వేమలి చైతన్య బాబు మిత్తి రెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సమగ్రంగా పంట నష్టాలను గుర్తించండి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : సమగ్రంగా పంట నష్టాలను గుర్తించి బాధిత రైతులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందేలా చూడాలని ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బందికి సూచించారు.

రాష్ట్రాభివృద్ధి కోసం మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలి

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : రాష్ట్రాభివృద్ధి కోసం మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రజలు గెలిపించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సూచించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఎస్.కోట మండలం కిల్తంపాలెం గ్రామం పరిధిలో భర్తాపురం ఎస్టీ కాలనీ వద్ద 25కోట్ల 40 లక్షల 44 వేల 996 రూపాయల విలువగల లబ్ధిదారుల సంక్షేమ పథకాల పట్టిక బోర్డును ఎమ్మెల్యే కడుబండి ఆవిష్కరించారు. అనంతరం జగనన్న మళ్లీ ఆంధ్రప్రదేశ్‌కి ఎందుకు అవసరమో వాలంటీర్లు, గృహసారథులు, గ్రామస్థులకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు వివరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన వైఎస్సార్సీపీ పార్టీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఫోక్ కల్చరల్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షులు మోపాడ కుమార్, వీరనారాయణం సోంబాబు, కిల్తంపాలెం సర్పంచ్ ఈశ్వరరావు, సారిపల్లి గణేష్, ఎలమంచిలి రాంబాబు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్ వెంకమ్మపేటలో 'ఏపీకి సీఎం జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలంటే'

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని ఆర్ వెంకమ్మపేటలోని గ్రామ సచివాలయంలో శుక్రవారం సాయంత్రం గ్రామసచివాలయందగ్గర ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ఎందుకు కావాలంటే కార్య క్రమాన్ని నిర్వహించారు. సచివాలయం ఎదుట అభివృద్ధి, సంక్షేమం పనులకు సంబంధించి డిజిటల్ పైన్ బోర్డును ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములు, జెడ్పీటీసీ బాబ్జి, మండలపార్టీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, ఎంపిడిఓ ప్రసాద్, ఈఓపిఆర్డీ కుమార్ వర్మ, శ్రీనివాసరావు సెక్రె టరీలు రజనీ గౌతమి, సచివాలయం సిబ్బంది పాల్గొని ప్రారంభంచేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు. అక్కడ నుండి వీదులలో నినాదాలు చేస్తూ ప్రధాన రోడ్డుకు చేరుకున్నారు. ప్రధాన రోడ్డుపై ఏర్పాటు చేసిన వైఎస్సార్సీపీ జెండాను నాయకులు ఎగురవేసారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి కరపత్రాలు పంపిణీ చేశారు. సిఎం జగన్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గూర్చి వివరించారు. రానున్న ఎన్నికలలో వైఎస్సార్సీపీ విజయం కోసం అంతా కష్టపడి పని చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోల ఈశ్వర నారాయణ, కొట్నాన రత్నాకర్, ఆర్వీ పార్థసారథి, కురమాన శ్రీనివాసరావు, ఏగిరెడ్డి గోపాల్, మర్రాపు ధనంజయ నాయుడు, వెంకట రమణమూర్తి, నాయకులు వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ కూరగాయలు ప్రదర్శన

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలం దుగ్గేరు గ్రామంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఆదేశాలు మేరకు ఈరోజు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ద్వారా పండించిన కూరగాయలు ప్రదర్శన మరియు అమ్మకానికి పెట్టడం జరిగింది. గ్రామ వ్యవసాయ సహాయకులు చంద్రశేఖర్ గారి ఆధ్వర్యంలో కూరగాయలు స్టాల్ ప్రారంభించడం జరిగింది. యూనిట్ ఇంచార్జిలు పి. అప్పలనాయుడు, ఉర్లక నాగార్జున మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ప్రదర్శన, అమ్మకం అనేది రైతు నుండి నేరుగా వినియోగదారులకు అందుబాటులో ఉంటాయి. మార్కెట్ ధరల కంటే అతి తక్కువ ధరలకు సహజ సిద్ధంగా పండించిన పంటలు తిందాం, ఆరోగ్యాన్ని కాపాడుకుందామని సూచించారు. ప్రతి శుక్రవారం ఇక్కడ కూరగాయల స్టాల్ పెట్టడం జరుగుతుందని, వినియోగదారుల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు శాస్త్రవేత్త గులివిందల అశోక్, మోడల్ మేకర్ ధనబాబు, ఐసీఆర్పీలు సుందరరావు, పాపారావు, వెంకట్రావు, వెంకటరమణ, అల్లు వెంకటరమణ, లక్ష్మణ, రైతులు పాల్గొన్నారు.

కార్యాదర్సులకు, డిజిటల్ అసిస్టెంట్లకు ట్రైనింగ్ ప్రోగ్రాం

విశాలాంధ్ర - పూసపాటిరేగ : గ్రామా పంచాయితీ పరి పాలనా బాగా జరగాలంటే గ్రామా స్థాయి అధికారులు ఐన గ్రామా కార్యదర్సులకు పరిపాలన చట్టాల పై పూర్తి అవగాహన ఉండాలని వారికీ శుక్రవారం మండల కార్యాలయంలో సిక్షణతో పాటు ప్రాక్టికల్‌గా వచ్చే ఇబ్బం దులను చట్ట పరిధిలో ఎలా అధిగమించాలో తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయ కులు శ్రీనివాస్, ఎంపీడీఓ రాధికా దేవి, ఇఓ.పీ.ఆర్‌డి. శ్రీనివాసరావు మండల కార్యాదర్సులకు, డిజిటల్ అసిస్టెంట్ల పాల్గొన్నారు.

రుక్మిణిగుడలో సమస్యలు పరిష్కరిస్తాం

పీఓ కల్పనా కుమారి

విశాలాంధ్ర - సీతంపేట : మండలంలోని రుక్మిణిగూడ గ్రామాన్ని పీవో కల్పనా కుమారి పరిశీలించారు ఆ గ్రామంలో రహదారి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సంధర్భంగా గ్రామస్థులతో మాట్లాడి, గ్రామ సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి వీడీవీకే కేంద్రాన్ని మంజూరు చేస్తామని అన్నారు. అదే విధంగా రోడ్డు, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసు కొంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు సవర రుగ్గయ్య, దేవనాపురం సర్పంచ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర' మెటీరియల్ అందజేత

విశాలాంధ్ర - పూసపాటిరేగ : రాష్ట్ర ప్రభుతం ప్రతిష్టాతమకంగా నిర్వాహిస్తున్న ఆడుదాం ఆంధ్రా స్పోర్ట్స్ మెటీరియల్ 22 సచివాలయాలకి మెటీరియల్ ఇచ్చారు. అందులో రెండు మగపిల్లల క్రికెట్ కిట్లు ఓక ఆడపిల్లల క్రికెట్ కిట్లు, షటిల్ బ్యాట్స్ ఆరు, కాక్ బాక్స్ మూడు ,నెట్ ఒకటి వెల్లి వాలి బాల్ మూడు, టెన్ని కోట్ రింగ్స్ రెండు ప్రచురణ పత్రాలు పంచాయితీలకు పంపిణి చేసారు

నేడు జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం జిల్లా కోర్టులో డిసెంబరు 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు రెండవ అదనపు జిల్లా జడ్జి మరియు న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్. దామోదరరావు తెలిపారు. అన్ని రకాలైన సివిల్, క్రిమినల్ కేసులు రాజీ చేయడం జరుగుతుందని, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కక్షిదారులు రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకొని వారియొక్క సమయాన్ని, డబ్బును ఆదాచేసుకోవాలని తెలిపారు.

ఓటర్ల జాబితా పరిశీలన

విశాలాంధ్ర (తెర్లాం): మండలం లో అరస బలగ గ్రామ పంచాయితీలో గల సర్పంచ్ సాయిరాం, సెక్రేటర్ తాజ్ భేగం శుక్రవారం 18 ఓట్లు మరిణించిన వారివి తీయడం జరిగింది అనీ అన్నారు. అలాగే చేర్పులు మార్పులు ఓటర్ లిస్టులో చూసి సవరణ చేయడం జరిగింది అని అన్నారు. అలాగే సెక్రేటర్, సర్పంచ్ కలసి అంగణ్వాడీ కేంద్రాల్లో బాలింతలకు పాలు, గుడ్లు, కర్జూరం, జొన్న పిండి, రాగి పిండి తదితర ప్రభుత్వం అందించిన కిట్లు అంగన్వాడీ కేంద్రాల్లో పంపిణీ చేసాం అని అరసబలగ సాయిరాం విలేకరితో తెలిపారు.

పేదలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట పట్టణంలో ఉన్న భారత్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఉచిత గ్యాస్ కనెక్షన్ పథకం 'ఉజ్వల యోజన' ద్వారా సీతంపేటకు చెందిన అంబటి అర్చన, ఈ. వరలక్ష్మి, కే.శకుంతల, కొత్తూరు గ్రామానికి చెందిన కే.వరలక్ష్మి, కె.పైడమ్మ, సిమ్మ కృష్ణవేణిలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లను భారతీయ జనతా పార్టీ నాయకులు మాజీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యదర్శి దొడ్డి సూర్యారావు, మండల పార్టీ అధ్యక్షులు దాసెట్టి దాశరథి, శక్తి కేంద్ర ప్రముఖులు బి.చంద్రశేఖర్, గనివాడ బంగారు నాయుడులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా డి.సూర్యారావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కట్టెల పొయ్యి మీద వంట చేసుకొని అనేక కష్టాలకు గురవుతున్న ఆర్థిక స్తోమత లేని పేద మహిళల కోసం ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్ పథకం తీసుకొచ్చారని, ఈ పథకం ద్వారా ఇప్పటికే 9.6 కోట్ల మహిళలు లబ్ధి పొందారని తెలిపారు. ఇంకా మిగిలి ఉన్న పేద మహిళల కోసం 75 లక్షల ఉచిత కనెక్షన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. దాన్లో భాగంగానే సిఎస్డిటి శ్రీనివాసరావు, డీలరు రాజ్ కుమార్ సమక్షంలో మహిళలకు గ్యాస్ కనెక్షన్ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. ఈ పథకం పొందిన మహిళలు నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలియజేయగా, బీజేపీ నేతలు కూడా ఇటువంటి గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టిన నరేంద్ర మోడీని అభినందించారు.

గిరిజనుల సమస్యలు తీరెదెప్పుడు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : మండలం లోని పెదమరికి పంచాయతీ పరిధిలోని కొత్తవూరు గిరిజనుల సమస్యలు ప్రభుత్వాలు మారినా, అధికారులు మారినా గిరిజనుల బ్రతుకులు మారడం లేదని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కన్వీనర్ పి సంగం అన్నారు. శుక్రవారం ఆ గ్రామ గిరిజనులతో కలిసి నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తవూరు - శ్మశాన వాటిక కు కనీస రహదారి సౌకర్యం లేదని కొత్తవూరు - రెబటిగూడకి రహదారి సౌకర్యం లేదని,రోడ్డు సదుపాయం కల్పించాలని,పెదమరికి పంచాయతీలో పూర్తిగా రీ-సర్వే జరగలేదన్నారు. కాబట్టి, అధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి పై మూడు అంశాలు పరిగణనలోకి తీసుకుని, చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తవూరు గ్రామస్థులు హిమరక లక్ష్మణరావు, సోదారాం, కొండ గౌర్రి వెంకటి, హిమరక భాస్కరరావు, ఊయక బాల, మండంగి సింగురు, సింగన్న పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పురపాలక సంఘం పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల ప్రగతిపై మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ప్రొసెస్ లో ఉన్న పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని, అలానే చేపట్టాల్సిన అత్యవసర అభివృద్ధి పనులను కూడా సత్వరమే ప్రారంభించి త్వరిత గతిన పూర్తి చేయాలని గుత్తేదారులకు ఆదేశించారు. అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో ఎలాంటి అలసత్వం వహించ కుండా అనుకున్న సమయంలోపు పూర్తి చేసి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ బి.గౌరీశ్వరి, కమీసనర్ జే.రామ అప్పలనాయుడు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, కౌన్సిలర్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, గుత్తేదారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ప్రథమ మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : విజయవాడలో డిసెంబర్ 10న నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మహాసభను జయప్రదం చేయాలని కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జి మహేంద్ర బాబు పిలుపునిచ్చారు , శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరేట్లో మహాసభ సంబంధించి ఆహ్వాన పత్రికలు పోస్టర్లను ఆవిష్కరించారు.అనంతరం వివిధ శాఖలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను కలిసి సమస్యల పరిష్కారానికి విజయవాడ జింఖానా మైదానంలో జరగబోయే మహాసభకు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా కాంటాక్ట్ మరియు అసోసియేషన్ అధ్యక్షులు జి మహేంద్ర బాబు ప్రధాన కార్యదర్శి పి శ్రీను పార్వతిపురం జిల్లా అధ్యక్షులు వై అప్పారావు, అశోక్ ఇతర కార్యవర్గ సభ్యులు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎత్తున పాల్గొన్నారు.

పలు గ్రామాల్లోని వరిపంటలను పరిశీలించిన విజయ్‌చంద్ర

విశాలాంధ్ర - సీతానగరం : నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో మీచౌంగ్ తుఫాన్ వల్ల వరికుప్పలు తడిసిపోవడం, పంటలుమునిగి పోవడంతో పాటు రైతులకు తీవ్రనష్టం జరిగిందని తెలుసుకున్న టిడిపి ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర గురువారం నాడు సందర్శించి పరా మర్శించారు. రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే తడిచిన ధాన్యాన్నికూడా రైతుల నుంచి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంట నష్ట పరిహారాన్ని అంచనావేసి తక్షణమే చెల్లింపు చేసేలా తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పలుగ్రామాల్లో వర్షానికి తడిచి ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులను ఆయన కలిసి పరామర్శ చేశారు. ఆయనతో పాటు టీడీపీ నాయకులు వెంకట నాయుడు, కొల్లి తిరుపతిరావు,రౌతు వేణుగోపాల నాయుడు, రెడ్డి సింహాచలం, బోను దేవీ చంద్రమౌళి, జి.చంద్ర మౌళి,ఆయా మండలాల, గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫెన్నింగ్ ఛాంపియన్షిప్ పోటీలను ప్రారంభించిన కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక రాజీవ్ క్రీడా ప్రాంగణంలో శుక్రవారం 10వ సబ్ జూనియర్ మరియు 9వ క్యాడిట్ రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఫెన్సింగ్ క్రీడకు మంచి ఆదరణ లభిస్తుంది అన్నారు. ఫెన్సింగ్ క్రీడాకారులు ఉత్తమ ప్రతిభను కనబరిచి లక్ష్యాలను చేరుకోవాలని ఉత్సాహపరిచారు. ఏ క్రీడలోనైనా ప్రతిభ కనబరిచి నట్లయితే మంచి ఫలితాలు వస్తాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలుగా గెలుపొంది మరిన్ని ఉత్తమ ఫలితాలు అందిపుచ్చుకోవాలని క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, వైసిపి నగర అధ్యక్షుడు ఆశపు వేణు, కార్పొరేటర్లు కంటుభుక్త తవిట్రాజు, కనకల నాగవల్లి, ఫెన్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం

విశాలాంధ్ర - (తెర్లాం):బాడంగి : మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం ఎంపీడీఓ కార్యాలయం నందు చైర్మన్ బొమ్మినాయని అప్పల నాయుడు అధ్యక్షతన మండల వ్యవసాయధికారి కే. శిరీష నిర్వహించడం జరిగింది.రైతులు తుఫాన్ అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ప్రస్తుతం విత్తనాలు కావాల్సిన ఆర్ బీకే వారీగా తీసుకోవడం జరిగింది. ఆర్ బీకేలలో ధాన్యం కొనుగోలుకి సన్నద్ధంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహామండలి సభ్యులు, జెడ్పీటీసీ సభ్యులు పెద్దింటి రామారావు, ఏఈఓలు పుష్పలత, గిరిజకుమారి, ఆర్ బీకే సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహణ

విశాలాంధ్ర - సీతానగరం : మండల వ్యవసాయ అధికారి ఎస్ అవినాశ్ అధ్యక్షతన మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశంలో సభ్యులు ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించి మండల పరిధిలోగల మిల్స్ కు మాత్రమే ట్యాగింగ్ చేయాలని, గోనె సంచులు మరియు హమాలీ నగదు త్వరితగతిన జమ అయ్యేలా చూడాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నామని , మండల పరిధిలోని మిల్స్ మాత్రమే ట్యాగింగ్ అయిందని తెలిపారు. అదే విధంగా ఇప్పటివరకు 31705 బస్తాలు ధాన్యం కొనుగోలు జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలుకు ఈ సంవత్సరం 2183 రూపాయలు మద్దతు ధర నిర్ణయించినట్టు తెలిపారు. అదే విధంగా మించాంగ్ తుఫాను కారణంగా కుప్పలుగా వేసుకున్న పనలను ఎండలో పెట్టి కొనుగోలుకు సిద్ధం చేయాలి అని సూచించారు. ఒకవేళ పనలు ఏమైనా తడిచిన వాటికి ఉప్పు ద్రావణం పిచికారి చేసుకోవడం వలన తడవడం వలన వచ్చే నష్టాన్ని తగ్గించవచ్చు అని సూచించారు.ఈ కార్యక్రమంలో సలహా మండలి చైర్మన్ పోల ఈశ్వర నారాయణ, జడ్పీటీసీ బాబ్జి, ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములు, బోర్డ్ సభ్యులు ముకుంద, శంకర రావు, రైతులు పాల్గొన్నారు.

పద్య పఠనం ధారనాశక్తికి మూలం

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లా గ్రంథాలయ సంఘం అధ్వర్యంలో శుక్రవారం పార్వతీపురం మండలం సంగంవలస గ్రామం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పద్య పఠన పోటీలు నిర్వ హించింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. ప్రశాంతి మాట్లాడుతూ ఇటువంటి పోటీలలో పాల్గొనడం విద్యార్థులకు మంచి అవకాశం అన్నారు. పద్య పఠనం ధారనాశక్తికి మూలం అన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు టి. శివకేశవరావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోను ఒక ప్రజా గ్రంధాలయం ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. సంగంవలస గ్రామం స్వయంగా ఒక ప్రజా గ్రంధాలయం ఏర్పాటు చేసుకొని ఆదర్శంగా నిలిచిందన్నారు. గ్రంథాలయాన్ని విద్యార్థులందరూ వినియోగించుకోవాలని, బాగాచదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అనంతరం 12 మంది విద్యార్థులకు పుస్తక బహుమతి పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంఘ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు బడే సత్యనారాయణ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విశాలాంధ్ర:

శివపార్వతులకు వేకువజాము నుండి అభిషేకాలు

విశాలాంధ్ర - పెదగంట్యాడ : ఈరోజు పెదగంట్యాడ నెల్లిముక్కు పోతు లూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శివపార్వతులకు వేకువ జాము నుండి అభిషేకాలు జరగాయి. అనంతరం శివ పార్వ తులు కళ్యాణం జరిగింది. ఈ కార్య క్రమంలో దంపతులు స్వామివారి కల్యా ణంలో పాల్గొన్నారు. అనంతరం అన్న సమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో ఓరజాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 75వ వార్డు కార్పొరేటర్ దంపతులు శ్రీమతి పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి, పులి శ్రీరామ రెడ్డి, పులి రాము, అలయ కమిట సభ్యులు పాల్గొన్నారు.

అన్నదాతను సకాలంలో ఆదుకోవాలి

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో అన్నదాతను ఆదుకోవాలి రైతే రాజు అనే పదానికి జగన్ ప్రభుత్వం తూట్లు పొడిస్తుందని, తడిచిన ధాన్యం కొనుగోలు చేయాలని నినాదాలు చేస్తూ.ఈరోజు "మక్కువ మండలం చెముడు పంచాయితీ"లో మిచౌంగ్ తుఫాన్ దాటికి నష్టపోయి నీట మునిగిన పంట పొలాలను పరిశీలించడం జరిగింది. తుఫానుతో మడుల్లో నీరు ప్రవహించడంతో వందల ఏకరాల్లో పంట నేలకొరిగిందని, మిగిలిన పంట నీటిలో వుండి తెగుళ్ల సోకి కుళ్లిపోయే ప్రమాదం వుందని, చేలల్లో మూడు నుండి నాలుగు అడుగుల మేర నీరు నిలిచిపోవడంతో పంట కుళ్లిపోయే ప్రమాదం వుందని రైతులు తెలిపారు. తుఫాన్ వల్ల చాలా ప్రాంతాల్లో వర్షం కురవడంతో రైతుల తమ పంటను కాపాడుకోవడానికి చాలా అవస్థలు పడుతున్నారు.. వరి పంటను కోసి అమ్మకానికి సిద్ధంగా ఉన్న పంటను వాహనాలు లేకపోవడంతో కొంత మంది రైతులు కిరాయి వాహనాలను ఏర్పాటు చేసుకొని ధాన్యాన్ని తరలిస్తున్నారు. మరి కొంతమంది రైతులు కల్లాల్లోనే కుప్పలుగా వేసి తార్పన్లు కప్పుకుంటున్నారు. ఈ సంవత్సరం సాగునీరు అందక చాలామంది రైతుల పంటలు వేయలేదు%%% వేసిన కొన్ని పంటలు పాడైపోయాయి, కొంతమంది వ్యయ ప్రయాసలు పడి మోటార్ల సాయంతో సాగునీరు పొలాలకు అందించి, పంటను పండించుకున్నారు. చేతికిందన పంటను ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా పంటను కొనడం ప్రారంభించకపోవడం, ఈలోగా తుఫాను ప్రభావంతో రైతులు కళ్ళాల్లోనే ధాన్యాన్ని భద్రపరుచుకుని చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటి వరకు చాలా ఏకరాల్లో వరి కోతలు పూర్తయ్యాయి, మరి కొంత వరి కోయాల్సి వుంది. అయితే చాలా వరకు నూర్పిళ్లు జరగలేదు, తుఫాను కారణంగా రైతులు పంటను పొలాల్లోనే కుప్పలుగా వేస్తున్నారు. మూడు రోజులుగా వర్షం కురుస్తుండడంతో తేమ పెరిగి నాణ్యత దెబ్బతిని రైతులు ఆందోళన చెందుతున్నారు. తుఫాను కారణంగా పంటను కోల్పోయిన రైతులను అధికారులు పరిశీలించి కొనుగోలు కేంద్రాల ద్వారా తడిచిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి. తడిసిన ధాన్యాన్ని నిబంధనల పేరుతో ఆపకుండా గిట్టుబాటు ధరకే కొనుగోలు చేయాలని, రవాణాకు అవసరమైన మేరకు వాహనాలను ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలకు తరలించాలని, కొన్నపంటకి పూర్వంలా సంవత్సరాల తరబడి రైతులను తిప్పకుండా వెంటనే డబ్బులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని మరియు అధికారులను డిమాండ్ చేస్తున్నాను. ఈ ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర ఏళ్లలో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించడంలో విఫలమైంది. చాలామంది రైతు కుటుంబాలు వ్యవసాయమే జీవనాధారంగా చేసుకొని అప్పులు చేసి మరి వ్యవసాయం చేస్తున్నారు, ఈ ప్రభుత్వం రైతులను ఆదుకోకపోవడంతో చాలామంది రైతు కుటుంబాలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. కావున ఈ చివరి 4 నెలల్లోనైనా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుల్ల వేణుగోపాల్ నాయుడు సీనియర్ నాయకులు మావుడి ప్రసాద్ నాయుడు, గొంగాడ భూషణం, చింతల తవిటి నాయుడు, బొంగు వాసుదేవరావు, బుడిసెట్టి గౌరి, పట్నాన మల్లేశ్వరరావు, పెంట సత్యం, రామారావు, శ్రీను కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.